# విముక్తి

**ఈ వారం కథ**

◆ జాస్తి రామకృష్ణ చౌదరి

ఉద్యోగం ఒక శిక్ష,అనుభవించక తప్పదు. బ్రతకాలంటే ఏదో ఒక పని చేయక తప్పదు. అందుకేఆఫీసుకువెళ్ళాను నేను ఆఫీసుకి వెళ్ళేటప్పటికి ఆఫీసులో ఒక ఉద్యోగి కూడా లేదు. అయితే అందరూ బిజీగానే వున్నారు. అదో విచిత్రం. గోడ గడియారం ఒక్కటే సిన్సియర్‌గా పనిచేస్తోంది. దానికున్న క్రమశిక్షణ, బాధ్యత ఈ మనుషులకి లేవు గదా అని నిట్టూర్చాను.

ఒక ఆఫీసరు తన క్రింది ఉద్యోగస్తులతో అనవసర విషయాలు, అల్పత్వపు విషయాలు మాట్లాడి సమయాన్ని వృథా చేస్తూ తన బలహీనతలను వాళ్ళకి తేటతెల్లమయ్యేలా ప్రవర్తిస్తే కలిగే దుష్ఫలితాల పర్యవసానమే నా ఎదురుగా కనిపిస్తున్న దృశ్యం. ఒక మనిషిని కంట్రోల్ చేయగలం. కానీ ఒక వ్యవస్థను కంట్రోల్ చేయడం లేదా దాన్ని మార్చడం చాలా కష్టం అందుకే అధికారి కూడా ఒక వ్యవస్థగా వ్యవహరించాలి. కానీ దురదృష్టవశాత్తు ఆ వ్యవస్థలో నేనూ ఒక భాగమైపోయి నేను సృష్టించుకున్న బలహీనతకి నేనే అలవడిపోయాను.

ఆఫీసులో సిన్సియర్‌గా, పంక్చువల్‌గా పని చేసే వ్యక్తి ఒకరు వున్నారు. ఆమె స్టెనో దీప్తి. ఆఫీసులో దీప్తి కనిపించలేదు. ఆమె కోసం నా కళ్ళు వెదుకుతూనే వున్నాయి. ఆమె నాలుగు రోజుల నుంచీ ఆఫీసుకు రావడం లేదు. నాకు చాలా అసహనంగా వుంది. ఆమె లేని ఆఫీసు నాకు నరకమే. దీప్తి అంటే చీకటిలో దీపం. ఆమె లేకపోయేసరికి నేను చీకటిలో వుండిపోయాను. డైరెక్టర్ కూడా నాలుగు రోజుల నుంచీ ఆఫీసుకు రావడం లేదు. ఇద్దరూ ఒకేసారి లీవ్‌లో వుండడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ విషయం మీద తర్జనభర్జనలు జరుగుతున్నాయి. గుసగుసలు వినిపిస్తున్నాయి. అందరికీ ఆనందం. నాకేమో దుఃఖం.

దీప్తి అంటే క్లర్క్‌గా పనిచేసే సావిత్రికి కుళ్ళు. దీప్తి అందం, ఆమె చలాకీతనం, ఆమె చాకచక్యం, ఆమెకి మేనేజ్‌మెంటు దగ్గరున్న గుర్తింపు సావిత్రిని చెడ్డదాన్ని చేశాయి. అందుకే ఆమె దీప్తికి సంబంధించిన ఒక రహస్య వార్తను బహిర్గతం చేసి అందరి కళ్ళల్లోకి గొప్పగా, గర్వంగా చూస్తూ పెళ్ళికాకుండా నేను ఎంత పవిత్రంగా, అమలినంగా వున్నానో



అని ఫోజు పెడుతూ నావంక కూడా అదో రకంగా చూస్తుంటే ఆ కళ్ళని పీకేయాలన్నంత కోపం వచ్చింది నాకు. పెళ్ళికాకుండా దీప్తి గర్భవతి అయిందన్న వార్తకి భూకంపం వచ్చి భూమి దద్దరిల్లినంత గందరగోళం కలిగింది ఆఫీసులో. నాకయితే తలలో RDX పేలినట్లే వుంది.

"ఆవిడకి ఐదో నెలకే సెలవిచ్చేశాడు గురుడు. మన భార్యలకి తొమ్మిది నెలలు నిండినా మనకు సెలవిచ్చాడా? ఇవ్వడు! ఎందుకిస్తాడు? ఆవిడ ఆయన ప్రియురాలు. సిగ్గు లేకుండా షికార్లు తిరిగి కడుపు కూడా చేసి మొహం చాటేసుకుంటున్నాడు. ఆవిడేమో హాయిగా పని తప్పించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటోంది" గొంతులన్నీ మూకుమ్మడిగా మా అందరిదీ ఒకటే బాధ అన్నట్టు గగ్గోలు పెడుతున్నాయి.

దీప్తి అంటే నా కిష్టం. దీప్తి అంటే నాకు ప్రాణం. దీప్తిని నేను ప్రేమించాను. కానీ దీప్తి నాకు దూరమైపోయింది. తానే నన్ను దూరంగా ఎక్కడికో తోసేసింది. దీప్తి గురించి ఆలోచనలతో నన్ను నేను మరచిపోయాను. కుక్కల మొరుగులు కూడా నాకు వినపడడం లేదు. గడియారం టంచన్‌గా ఐదు కొట్టింది. ఆఫీసులో ఎవరూ లేరు. నేనూ, ఫ్యాన్ తప్ప.

ఇంటికి బయలుదేరాను. ఒంటరిగా వుండే వాళ్ళకి ఇల్లొక నరకం. అయినా తప్పదు. అక్కడికే చేరాలి రాత్రికయినా, తెల్లారేసరికయినా. ఆలోచిస్తూ నడుస్తున్నాను. ఈ విషయం సావిత్రికి ఎలా తెలిసిందో? సావిత్రినే అడిగితే పోలా! ఒకవేళ దీప్తికి పెళ్ళైపోయిందేమో. ఈ మనుషులు అనవసరంగా అపార్థం చేసుకుని ఆమెకి కళంకాన్ని ఆపాదిస్తున్నారేమో? పెళ్ళి అయిపోతే మాటవరసకైనా చెప్పకుండా వుంటుందా! ఎప్పుడూ నేను నా ప్రేమ గురించి డైరెక్ట్‌గా చెప్పకపోయినా నా మనసులోని ఉద్దేశం ఆమె గ్రహించే వుండాలి. అప్పుడైనా ఆమె ముందు జాగ్రత్తగా తనకి పెళ్ళైన విషయం చెప్పాలిగా? నో! పెళ్ళయి వుండదు. ఇదంతా ఆ డైరెక్టరు పనే అయివుంటుంది.

రెండు రోజుల నుంచీ పనిమనిషి రాజ్యం రాకపోవడంతో ఇల్లు అపరిశుభ్రంగా వుంది.

రాజ్యం వుండే ఇల్లు నా ఇంటికి ఒక మైలు దూరంలో వుంటుంది. ఆమెని పిలుచుకుని వద్దామని వెళ్ళాను. రాజ్యాన్ని పిలిస్తే ఆమె భర్త బయటకు వచ్చాడు.

"రాజ్యం పనికి రావడం లేదు ఏమైంది?" అన్నాను.

అతను మాట్లాడలేదు.

"ఇల్లు శుభ్రం చేయాలి. బట్టలు ఉతకాలి. గిన్నెలు కడగాలి. లోపల వుందేమో తొందరగా రమ్మని చెప్పు" అన్నాను.

"అది లేదు, పనికి రాదు" అన్నాడతను తాపీగా!

"ఏం?"

"అది ఎవరితోనో లేచిపోయింది" అతను మాట్లాడుతుంటే తాగిన వాసన ఘాటుగా వస్తోంది. అతని మాటలు కూడా ఘాటుగా వున్నాయి. వెనక్కి తిరిగాను. బరువుగా అడుగులు వేసుకుంటూ కదిలాను. దారిలో రాజ్యం ఎదురైంది. కొంచెం ప్రాణం కుదుటపడింది.

"ప్రాణం బాగోలేదు సారూ, ఒకటే జొరం. పనిలోకి రాలేకపోయినా. రేపు తప్పకుండా



అంతా మోసం, నువ్వు మోసం, నీ ప్రేమ మోసం, నీ భావాలు మోసం! నువ్వు దీప్తిని ప్రేమించావా? లేదు. నలుగురు దొంగల్లో నువ్వూ ఒకడివి. ఆమె నుంచీ ఏదో దొంగిలించాలని గుంట నక్కలా ఎదురుచూస్తున్న వాళ్ళలో నువ్వూ ఒకడివి. నువ్వు నిజంగా ఆమెను ప్రేమిస్తే ఆఫీసులో అందరూ ఆమెనలా అవమానిస్తుంటే, బొమ్మలా చూస్తూ వుండిపోతావా? నీలో మానవత్వం ఏమయింది? అసలు నీలో హృదయం ఏమయింది? నువు వట్టి శూన్యానివి.

వస్తాను సారూ. ఇప్పుడే డాక్టరుకాడికి పోయి మందు తీసుకొని వస్తున్నా" అంది రాజ్యం.

"రాజ్యం, మీ ఇంట్లో వున్న మనిషి మీ ఆయనే కదూ" అని అడిగాను.

"కాదు సారూ. ఆడు నన్ను వుంచుకున్నాడు" రాజ్యం అలా అనగానే నాలో బాంబు పేలింది.

"అయితే, మరి నీకు భర్త లేడా?" అడిగాను.

"ఉన్నాడు సారు" మరో బాంబు ప్రేలడానికి సిద్ధంగా వుంది.

మరి అతను నువ్వు ఎవరితోనో లేచిపోయావని అంటున్నాడేమిటి?

"నిజమే సారు. ఆ బాడుకోవ్‌గాడ్ని నమ్మి బంగారంలాంటి మొగుడ్ని వదిలేసినా. ఈడికి శానామంది ఆడోళ్ళతో సంబంధం వుంది సారు. నన్ను కట్టుకున్న మొగుడు, మరో పెళ్ళి చేసుకోకుండా ఈ సెడిపోయిన దాన్ని గురించి చూస్తుండని తెలిసింది. ఆడు శ్రీరామచంద్రుడు సారు. ఆడు నా సొంత మావ. అందుకే వాడికి నేనంటే అంత ప్రేమ. ఈ తాగుబోతు ముండాకొడుకును వదిలేసి నా తప్పు తెలుసుకుని నా మొగుడికాడికి పోయినా. ఆడ్ని నన్ను క్షమించమని చెప్పి అడిగిన. ఆ కోపంతో నన్నుంచుకున్నోడు నీతో గట్లా సెప్తిండు" అని రాజ్యం చెబుతూవుంటే నాలో బాంబు పేలలేదు. ఏకంగా మెదడే పేలిపోయింది.

పెళ్ళి కాకుండా దీప్తి గర్భవతి అవడం, పెళ్ళయిన స్త్రీ తన సొంత మొగుడితో లేచిపోవడం, నన్ను పిచ్చెక్కిస్తున్న జనం, నా వంట్లో కొద్దిగా జ్వరం.

దీప్తి ఇంటికి వెళ్ళాలనిపిస్తోంది. కానీ దీప్తి దగ్గరకి దారి లేదు. ఏదో అడ్డం. ఆమె కడుపులో పెరుగుతున్న బిడ్డ. నా మనసులో ముల్లు. ఆఫీసుకు వెళ్ళాను. కాస్త ముందుగానే వెళ్ళాను. అయినా ఆలస్యంగానే వెళ్తున్నట్టుగా వుంది. ఒక ఎనిమిది గంటలు కష్టపడితే కనీసం ఒకరోజు జీవితానికి సార్థకత వుంటుంది. కానీ ఏకాగ్రత లేదు.

ఆఫీసొక నరకం, ఇల్లొక నరకం. నరకం నుంచి మళ్ళీ నరకానికే ప్రయాణం. ఇంటికి చేరాను. మంచం మీద పడుకు న్నాను. చేతికి వచ్చిన పుస్తకంలో పేజీలు తిప్పసాగాను. ప్రతి పేజీలోనూ దీప్తి మొహమే కనిపిస్తోంది. అది అసలు ఏ మగాడి జీవితంలో మరచిపోలేని మొహం. దేవుడు కూడా ఒదులుకోలేని సౌందర్యం ఆమెది. నాలో ఏదో కోపం, కసి, ఆవేశం, పగ, చంపాలన్నంత క్రోధం. కానీ ఏమీచేయలేకపోయాను. ఎందుకంటే తప్పు నాది. లోపం నాది. ఆలస్యం నాది. నాకా అదృష్టం లేదని భావించి బాధపడి నిద్రకి ఉపక్రమించాను. నిద్ర రావడం లేదు. లేచి తిరిగాను. కళ్ళు మూతపడడం లేదు. కానీ నిద్రొస్తోంది.

గతం నా ముందు కదులుతోంది. నా డైరీలోని పేజీలు వెనక్కి మళ్ళుతున్నాయి. "ఏమిటి? Love is a Spotaneous emergence of eternal music from transcendantal spirit" అని కదూ నీ డైరీలో వ్రాసుకున్నావు. "అంతా మోసం, నువ్వు మోసం, నీ ప్రేమ మోసం, నీ వాక్యాలు మోసం, నీ భావాలు మోసం. దీప్తిని ప్రేమించావా? లేదు! నలుగురు దొంగలలో నువ్వూ ఒకడివి. ఆమె మంచి ఏనో దొంగిలించాలని గుంటనక్కలా ఎప్పడి నుంచో ఎదురుచూస్తున్న స్వార్థ సమాజంలో ఒకడివి. నీవు నిజంగా ఆమెని ప్రేమిస్తే ఆఫీసులో అంత రభస జరుగుతుంటే, ఆమె గుండెని అందరూ కలిసి పిసికేస్తుంటే నువ్వలా నిర్దాక్షిణ్యంగా ఒట్టి బొమ్మలా చూస్తూ వుండిపోతావా? నీలో మానవత్వం ఏమైంది? నీ అధికారం ఏమైంది? నీలో ఆర్ద్రత ఏమైంది? నీలో ఆవేశం ఏమైంది? అసలు నీలో హృదయం ఏమైంది? నువ్వు ఒట్టి శూన్యానివి" అని ఆ వ్యక్తి అంటుంటే నా చెంప చెళ్ళుమన్నట్టయింది. నాకారాత్రి బాగా నిద్రపట్టింది. ఉదయం లేచి చూస్తే అతను లేడు. వెళ్ళిపోయాడు. అతను వెళ్ళిపోవడమే సంతోషం అనిపించింది. ఎందుకంటే అతనంటే నాకు భయం. అతను నాకు స్నేహితుడే కానీ మేమిద్దరం బద్ధ విరోధులం. నా దారి వేరు. అతని దారి వేరు. నా దృక్పథం వేరు, అతని దృక్పథం వేరు. నా ధ్యేయం వేరు, అతని ధ్యేయం వేరు. అతనిది భావన, నాది కామన.

ఆ రోజు ఆదివారం. ఆఫీసుకు సెలవు. ఆ రోజు ఎలాగైనా దీప్తిని కలవాలని నిశ్చయించుకున్నాను. చూచాయగా ఆమె నా కెప్పుడో చెప్పిన చిన్న చిన్న ఆధారాలను పోగుచేసుకుని గుర్తుపెట్టుకుని ఆమె ఇంటికి బయలుదేరాను. కష్టపడి దీప్తి ఇంటి చుట్టూ అల్లుకున్న పజిల్‌ను పూర్తిచేసాను. ఆమె ఇల్లు దొరికింది. నాలో ప్రాణం బ్రతికింది. దీప్తి నన్ను లోనికి ఆహ్వానించింది. ఆ ఇంట్లో దీప్తి తప్ప ఇంకెవ్వరూ లేరు.

"ఎందుకు చేశావీ పని?" కోర్టులో వకీలు మాదిరిగా అడిగాను.

"ఏం పని?"

ఎంత సింపుల్‌గా అడుగుతోంది. తాను గర్భవతినన్న విషయం తనకే తెలియనట్టుగా ఎంత అమాయకంగా నటిస్తోంది అనుకుని మథనపడ్డాను. "పెళ్ళికాకుండా?" అని అర్థోక్తిగా ఆగిపోయాను. "పెళ్ళి. అదో పెద్ద ట్రాష్. ప్రెగ్నెన్సీ అదంతకంటే పెద్ద ట్రాష్. నాకు పుట్టబోయే బిడ్డకి తండ్రి వున్నాడు. కానీ అతను నాకు దేవుడు. ఆయనకో భార్య వుంది. ఆమె నాకు దేవత. ఆయన నన్ను ప్రేమించలేదు. నేనే ఆయన్ని ప్రేమించాను. ఆయనే నాకు ప్రేమించడం నేర్పాడు. ఆయన నన్ను పాడుచేయలేదు. నేనే ఆయన్ని పాడుచేశాను. అలాగని అతడు చెడిపోలేదు. ఆయన భార్య రుక్మిణి. నేను మీరాని. ఒక వ్యక్తికి ఇద్దరు భార్యలు వుండడంలో తప్పేముంది? ఆ వ్యక్తికి ఇద్దర్ని సమానంగా ప్రేమించే హృదయం వుండడం ముఖ్యం. సమాజానికి నీళ్ళు నా భార్యలని చెప్పగలిగే తెగువ కలిగి వుండడం ప్రధానం. ఆయన నేను తన భార్యనని ప్రపంచానికి పరిచయం చేస్తానని కూడా అన్నారు. కానీ నేనే వద్దన్నాను. ప్రపంచానికీ, సమాజానికీ ఎందుకు చెప్పాలి. అది మా ముగ్గురి మధ్య వుండవలసిన అనుబంధం, అవగాహన. అవునా? ఏ మగాడు నన్ను ప్రేమించాడు, ఏ మగాడు నన్ను పెళ్ళి చేసుకుంటానని చెప్పగలిగాడు. ఏ మగాడు నన్ను కామిస్తే నేను గర్భవతినైతే నాకు పుట్టబోయే బిడ్డకి తాను తండ్రినని గర్వంగా చె ప్పుకోగలనని ప్రమాణం చేయగలిగాడు? ఎవడూ లేడు. ఒకడికి నా శరీరం కావాలి. ఒకడికి నా సంపాదన కావాలి. ఒకడికి నా సౌందర్యం కావాలి. ఒకడికి నా శవం కావాలి. కానీ అతనికి నా జీవితం కావాలి. అందుకే నా జీవితాన్ని అతనికి సమర్పించాను.

"ఎవరతను" అని విషాదంగా అడిగాను దీప్తిని. "మన డైరెక్టర్" అంది దీప్తి.

అది నేను ఊహించిందే. అయినా నమ్మలేకపోయాను. ఒక వైపు దీప్తిని అర్థంచేసుకోలేని పరిస్థితి. మరోవైపు నన్ను నేను అర్థం చేసుకోలేని స్థితి. "దీప్తి నిన్ను నేను నిజంగా ప్రేమించాను. కాని నువ్విలా చేయడం అన్యాయం. ఆఫీసులో స్టాఫ్ అంతా నీ గురించి నీచంగా మాట్లాడుతుంటే నేను కుమిలి కుమిలి చస్తున్నాను తెలుసా?"

"వాళ్ళు నీచంగా మాట్లాడ్డమేకాదు, వాళ్ళు నీచంగా బ్రతుకుతున్నారు కూడా. కాని నాది ప్రేమ. అందుకే ధైర్యంగా బయటికి వ్యక్తం చేశాను. ఆయన హోదాకి, ఆయన గౌరవానికి భంగం రాకూడదనీ, ఉద్యోగానికి రాజీనామా చేశాను" చెప్పింది దీప్తి.

ఇంటికి (నరకానికి) బయలుదేరాను. కానీ అదృష్టం. ఇంటికి చేరుకునేసరికి మా ఇంటి గుమ్మం ముందు నిలబడి వుంది తులసి.



"మీ ఆయన చొక్కా జేబులు వెతికినందుకే నిన్ను అంతగా కొట్టాడా? ఇంతకీ ఎంత డబ్బు దొరికింది?"


"డబ్బు కాదు- ఆయన గర్ల్ ఫ్రెండ్ ఫోటో దొరికింది!"

★ ★ ★

"ఓ సిగరెట్ వుంటే ఇవ్వవోయ్" రామ్ నడిగాడు శ్యామ్.

"నువ్వు మానేశావని విన్నాను"

"నువ్విన్నది నిజమే- కాల్చడం కాదు, కొనడం మానేశాను!"



ఆమెను చూసి ఆశ్చర్యపోయాను.

"మీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడడానికి వచ్చాను. లోనికి రావచ్చా" అని అడిగిందామె. నేను సంకోచించాను. బయటికి దృష్టి సారించాను. ఆమెను లోనికి రమ్మన్నాను. ఆమె లోనికి వచ్చి కూర్చుంది.

"మీకు పెళ్ళి కాలేదని తెలిసింది. అయినా ఇంతవరకూ పెళ్ళి కాకుండా ఎందుకుండిపోయారు? మీకు ఏమైనా వ్యక్తిగతమైన బాధ్యతలుగానీ, సమస్యలుగానీ వున్నాయా?" అని అడిగిందామె.

ఆమె ఆ ప్రశ్న వేయగానే నాకు కోపం వచ్చిన మాట నిజం. కాని దిగమింగుకున్నాను మౌనంగా వుండిపోయాను.

"క్షమించండి మీ మనసు నొప్పించినట్టున్నాను. అయినా ఎవరి అభిరుచులు, ఎవరి సమస్యలు వాళ్ళకి వుంటాయి కదా. బహుశా వచ్చిన అమ్మాయి ఇంతవరకు మీకు తటస్థపడి వుండకపోవచ్చు. అవునా?" అంది నవ్వుతూ.

ఒక ప్రక్క గుచ్చిగుచ్చి ప్రశ్నిస్తూ క్షమించమని అంటోంది. మరోపక్క క్షమించమని అంటూ తెలివిగా ప్రశ్నిస్తోంది. తెలివైందే అనుకున్నాను మనసులో.

"అసలు విషయానికి వస్తాను. నేను మీకు ఒక పెళ్ళి సంబంధం తీసుకుని వచ్చాను. అమ్మాయి చాలా బాగుంటుంది. పెళ్ళికూతురు ఎవరో కాదు. మా అమ్మాయే. నా కడుపున పుట్టింది కాదు. మా అక్క కూతురు. పేరు భావన. నా కన్నకూతురు కంటే ఎక్కువగా ప్రేమగా, గారాబంగా పెంచాను. దానికిప్పుడు ఇరవై సంవత్సరాలు. మీరు వయసులో దానికంటే పెద్దవాళ్ళే కావచ్చును. అయినా దాన్ని మిమ్మల్ని పెళ్ళి చేసుకోమని ఎందుకు అడుగుతున్నానో తెలుసా? దానికి భర్తగానే కాకుండా ఒక పెద్దమనిషిగా, శ్రేయోభిలాషిగా మంచి మనసుగల వ్యక్తిగా ఆమెను జాగ్రత్తగా చూసుకుంటారన్న ఆశతో, ధీమాతో."

నేను కాసేపు ఒక అర్థంకాని పరిస్థితిలో వుండిపోయాను. ఆమె మతి చలించి మాట్లాడుతోందో, మతి వుండి మాట్లాడుతుందో నాకు అర్థంకాలేదు. ఆమెలో ఎటువంటి భయం గానీ నాకు కనిపించలేదు. అయినా ఆమె ధైర్యాన్ని మాత్రం మెచ్చుకోక తప్పదు. నా హోదా ఏమిటో, నా వంశం ఏమిటో, నా కులం ఏమిటో, నా ధ్యేయం ఏమిటో తెలుసుకోకుండా సరాసరి ఇంట్లోకి వచ్చి తన కూతుర్ని పెళ్ళి చేసుకోమని అడుగుతుంటే ఆమెని తక్షణం ఇంట్లోంచి వెళ్ళిపొమ్మని గట్టిగా తిట్టాలనిపించింది. కాని ఏమీ అనలేకపోయాను. ఆమె కళ్ళల్లో ఏదో శక్తి.. ఆమె మొహంలో ఏదో ఆర్తి, నాలో ఏదో అనుమానం. ఆమె గురించి బయట నేను విన్న వార్తలకీ, వాస్తవానికీ సంబంధం వుందా, లేదా? అన్న ప్రశ్న నాలో కలిగింది. ఆమె ఏదో చెప్పబోతుంటే ఆమె వంక చూస్తూ వుండిపోయాను.

"మా అక్క ఒక వ్యక్తిని ప్రేమించింది. అతనికి మనసిచ్చింది. అతన్ని గుడ్డిగా నమ్మింది. పెళ్ళి అనే అతని ఎరకి తను మెడ వంచింది. నాన్నకి ఆ పెళ్ళి ఇష్టంలేక ఒప్పుకోకపోవడంతో అతనితోపాటు వెళ్ళిపోయింది. అతను తాళి కట్టిన మా అక్కతో కొన్నాళ్ళు సంసారం చేసి అక్క కడుపున బిడ్డ పడ్డాక అక్క జీవితంలోంచి తప్పించుకుని ఆమెని ఒంటరిని చేసి వదిలేసి పారిపోయాడు. అక్క గర్భవతై ఇంటికి వచ్చింది. తనకు జరిగిన అన్యాయాన్ని నాన్నకు చెప్పకుండా తనలోనే దాచుకుంది" తులసి చెపుతుంటే ఇదంతా మామూలుగా జరిగేదే అని మనసులో అనుకున్నాను. అయినా ఆమె చెప్పేది నిజమని గ్యారంటీ ఏమిటి? సెక్స్ అనేది మగాడికి ఎంత అవసరమో ఆడదానికీ అంతే అవసరం. ఆ క్షణం ఆ సుఖం కోసం వాడితో తిరిగింది. కడుపు తెచ్చుకుంది. పుట్టబోయే బిడ్డకి తండ్రి కోసం పెళ్ళి చేసుకోమని అడిగి వుంటుంది. వాడు పారిపోయాడు. పారిపోయిన మగాడిది ఏమీ తప్పు లేదు. తప్పంతా ఆమెదే అనుకున్నాను నాలో నేను.

"అమ్మ లేని మమ్మల్ని ఎంతో గారాబంగా పెంచాడు నాన్న. తన దుఃఖాన్ని తనలోనే దాచుకుని భర్త తనను మోసం చేశాడన్న విషయం నాన్నకు తెలిస్తే ఎక్కడ గుండె ఆగి చచ్చిపోతాడోనన్న భయంతో తన కష్టాన్ని దిగమింగుకుంది అక్క. అక్క భర్త మా ఇంటికి రాకపోవడంతో నాన్నకు అనుమానం కలిగింది. అక్కని అడిగితే అర్జంటుగా అవకాశం వస్తే తన భర్త దుబాయి వెళ్ళిపోయాడని చెప్పింది. కొన్నాళ్ళకి బిడ్డని ప్రసవించి అక్క కన్ను మూసింది. సంఘం ద్వారా అసలు విషయం తెలుసుకున్న నాన్న కుమిలి కుమిలి క్రుంగిపోయాడు. దేవుడు నాన్నను కూడా తీసుకుపోయాడు. భావన నాకు ఒక బాధ్యత అయ్యింది?"

తులసి తన కథ చెపుతుంటే నాలో ఏడుపు రావటం అటుంచి బోరుకొట్టసాగింది. కానీ తప్పదు. ఆమె చెప్పేది వినడంలో నేను కనబరిచే శ్రద్ధ, జాలిలో కూడా నా స్వార్థం దాగివుంది. ఆమె చెప్పసాగింది.

ఎంబ్రాయిడరీ, ఆర్ట్ బొమ్మలను తయారు చేసే పని ప్రారంభించాను. జీవితం అంటే వ్యాపారంగానో, వ్యాపార మంటే జీవితంగానో కాకుండా జీవిండం కోసం వ్యాపారానికి నిలునిచ్చాను. ఈ వ్యాపారంలో నా శ్రమని, నా మనసుని, నా తెలివితేటలని మూలధనాలుగా వాడుకున్నాను. మగవాళ్ళు కోరుకునే నా శరీరాన్ని కేవలం నా వ్యాపారానికి అడ్వర్టైజ్‌మెంట్‌గా మాత్రమే ఉపయోగించాను. కానీ నేను నా శీలాన్ని మాత్రం కోల్పోలేదు సార్" అని తులసి అంటుంటే గద్గదమైన ఆమె స్వరంలో నిజాయితీని గుర్తించాను. ఆమె కళ్ళ వెంబడి నీళ్ళు ప్రవహిస్తున్నాయి. నాలో రవ్వంత స్పందన. ఆమె ఇంకా ఏదో చెప్పబోతోంది.

"మీ అక్క పేరేమిటి" అన్నాను. నా మాటలు నాకే వినిపించనంత నెమ్మదిగా.

"శాంతి" చెప్పింది తులసి.

"అసలు మీదేవూరు" అడిగాను.

చెప్పిందామె.

అంతే నా గుండె అకస్మాత్తుగా ఏడవడం మొదలుపెట్టింది. నన్ను నిలువుగా కాల్చేస్తున్న యథార్థం. నాలో పాపి యముడై నా ప్రాణాన్ని పాశంతో లాగేస్తున్నట్టు భావన.

శాంతిని భర్తగా మోసం చేసాను. దీప్తిని ప్రియుడిగా మోసం చేశాను. నేను విటుడినై ప్రేమికుడిననుకొని నన్ను నేను మోసం చేసుకున్నాను. ఎంతో మంది కన్యల్ని పెళ్ళి చూపులతో మోసం చేసాను. తులసిని కూడా నేనొక మన్మథుడినై మోసం చేయాలనుకున్నాను. కన్నకూతురైన భావనని కూడా మళ్ళీ మగవాడిగా మోసం చేయడానికి సిద్ధపడుతున్న పరిస్థితిలో నా జీవితంలోకి అమృతం ప్రవహించడం నా అదృష్టం. ఒక భయంకరమై జీవన ప్రమాదం తప్పడం నా పూర్వజన్మ సుకృతమేనేమో.

తులసి జీవితం ఆమె స్వార్థ విరతి, ఆమె గుండె స్థైర్యం, ఆమె ఆలోచనా సరళి, ఆమె జీవన శైలి, ఆమె పవిత్రత, ఆమె పెంపకంలో పెరిగిన భావన తాలూకు ఊహ నన్ను కదిలించివేశాయి.

నాలో ఏదో కొత్త బలం చేకూరింది. తులసిని దగ్గరకి లాక్కొని అక్కున చేర్చుకుని తలపై చేయి వేసి నిమిరి "తులసీ నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను. ఈ క్షణం నుండి నువ్వు నా అర్ధాంగివి. భావన నా కన్నకూతురు" అంటూ కన్నీళ్ళు విడిచాను.

"నేను శాంతికి చేసిన అన్యాయానికి నా జన్మకి నేను చేసిన పాపానికి ప్రాయశ్చిత్తంగా నా జీవితాన్ని ప్రక్షాళన చేసుకునే అవకాశాన్ని నా కివ్వు. నన్ను క్షమించి నీ భర్తగా స్వీకరించు" అని మాత్రం అనగలిగాను. కానీ తులసి కళ్ళల్లోకి సూటిగా చూళ్ళేకపోయాను. ●

---

"ఉదయాన్నే నా ఆస్తి నంతా ఇన్స్యూర్ చేసి, మధ్యాహ్నం ఒకవేళ అగ్నిప్రమాదం జరిగితే నాకేం లభిస్తుంది?" ఆశగా ఇన్స్యూరెన్స్ ఏజెంట్ నడిగాడు అతితెలివిరావు.

"ఏడేళ్ళ జైలుశిక్ష" చెప్పాడు ఏజెంట్.

★ ★ ★

"మీ షష్టిపూర్తినాడే విడాకులు కోరుకుంటున్నారు. విచిత్రంగా వుందే?"

"అవును– ఇన్నాళ్లు అనుభవించిన కష్టాలు ఇక జీవితాంతం అనుభవించదల్చుకోలేదు!"




–శర్మ సిహెచ్.

